
సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా
శనివారం । 23 । ఆగస్టు । 2025



కృష్ణమ్మ పరవళ్లు..

వరద నీటితో కృష్ణమ్మ నిండుకుండను తలపిస్తోంది. విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి దిగువకు ఉధృతంగా ప్రవహిస్తోంది. జల సవ్వడులు తిలకించేందుకు క్యూ కడుతున్నారు.



పడిగాపులు

పెడన: యూరియా కోసం రైతులకు పడిగాపులు తప్పడం లేదు. ఉమ్మడి జిల్లాలో ఎరువుల కోసం క్యూ కట్టారు. పోలీసు బందోబస్తు మధ్య ఎరువులు పంపిణీ చేశారు.

సమస్యల పరిష్కారానికి వినతి



భవానీపురం: దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం మాజీ అధ్యక్షుడు బందెల కిరణరాజ్ ఏపీ దివ్యాంగుల, వయోవృద్ధుల, హిజ్రాల స్త్రీ శిశు సంక్షేమ రాష్ట్ర డైరెక్టర్ ప్రకాష్ రెడ్డికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు.

న్యూస్‌రీల్

దుర్గమ్మకు విరాళాలు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మకు శుక్రవారం పలువురు భక్తులు విరాళాలు సమర్పించారు. అమ్మవారి నిత్యాన్నదానానికి నిడమానూరుకు చెందిన శివరామకృష్ణ ప్రసాద్, జ్యేష్ఠ దంపతులు రూ. లక్ష విరాళాన్ని అందజేశారు. ఏలూరుకు చెందిన పి.శ్రీరామ్ సీతారామయ్య, ప్రియాంకల కుమారుడు త్రిలోక్య, ఆర్యల పేరిట ఆలయ అభివృద్ధి పనులకు రూ.1,00,005 విరాళాన్ని అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. ప్రసాదాలు అందజేశారు.

ఓబీసీలకు న్యాయం చేయండి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు



లబ్బీపేట(విజయవాడతూర్పు): ఓబీసీలకు న్యాయం చేయాలని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. విజయవాడ టిక్కిల్ రోడ్డులోని బీసీ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ లౌకిక- సామ్యవాదాలను నెత్తికెత్తుకున్న కాంగ్రెస్, ఇప్పుడు ఓబీసీలకు మేలు చేసేది మేమే అంటున్నారన్నారు. హిందుత్వకు తోడుగా ఓబీసీ వాదాన్ని ఎత్తుకుంటున్న బీజేపీ కూడా కాంగ్రెస్‌కు పోటీగా, దేశవ్యాప్త ఓబీసీ సంఘాల పోరాటాలకు తలొగ్గి, ఇప్పటికే జనగణనతో పాటే సమగ్ర కుల గణనకు సిద్ధపడినట్లు తెలిపారు. ఓబీసీల తరపున ఎవరు బలమైన గళం వినిపిస్తారో, ఎవరు న్యాయం చేస్తారో 2029 ఎన్నికల్లో దేశంలోని ఓబీసీలు వారి పక్షానే ఉంటారన్నారు. ఇప్పటికే కేంద్రప్రభుత్వం జనాభా లెక్కలతో పాటు, కులగణన చేస్తామని ప్రకటించిందని, చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీలకు ఉపకోటా అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఉద్యోగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీవీఎస్ మూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి ఉమా మహేశ్వర రావు, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నాలుగు కంటే తక్కువ దరఖాస్తులు వస్తే రీ నోటిఫికేషన్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఏపీ నూతన బార్ పాలసీ (2025-28) లో భాగంగా ఒక బార్‌కు కనీసం నాలుగు దరఖాస్తులు వస్తేనే సదరు గెజిట్ వరుస నంబర్ బార్ లాటరీ తీసి విజేతకు బార్ కేటాయిస్తారని జిల్లా ఆబ్కారీ అధికారి వి. శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా బార్‌కు సంబంధించి ఒకటి లేదా రెండు నుంచి మూడు దరఖాస్తులు మాత్రమే వచ్చినట్లయితే సదరు బార్‌కు లాటరీ తీయబోరని పేర్కొన్నారు. దరఖాస్తులు రాకుండా మిగిలిపోయిన బార్ల కేటాయింపునకు మరోసారి నోటిఫికేషన్ ఇస్తారని తెలిపారు. రీ నోటిఫికేషన్‌లో సదరు బార్‌కు నాలుగు అప్లికేషన్స్ రానట్లయితే, అది డిస్పోజల్ ఆగిపోయిన సందర్భంలో సింగిల్ దరఖాస్తుదారులకు వారు చెల్లించిన సొమ్ము రూ. 5.10లక్షలు వాపసు చేస్తారని వివరించారు. ఎమ్మార్పీ రూ. 110 మద్యాన్ని బార్‌లకు కూడా సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

దసరా ఏర్పాట్ల పరిశీలన



లబ్బీపేట(విజయవాడతూర్పు): దసరా మహోత్సవాల్లో అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు ఉండాలని పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు అన్నారు. ఆయన శుక్రవారం ఇతర పోలీస్ అధికారులు, శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద నుంచి హెడ్ వాటర్ వర్క్స్ వద్ద ఏర్పాటు చేసే హోర్డింగ్ ఏరియాలను పరిశీలించారు. బారిగేడింగ్ ఎలా చేయాలి, భక్తులు లోనికి వెళ్లడానికి, బయటకు రావడానికి ఏర్పాటు చేసే మార్గాలపై టెంపుల్ ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడి వారికి సూచనలు చేశారు. భద్రతా ఏర్పాట్లపై అధికారులు, పోలీసులకు సూచనలు చేశారు.

చినుకు పడితే నరకమే!

- చిన్నపాటి వర్షానికే విజయవాడలో రహదారులు జలమయం
- వాన నీరంతా రోడ్లపైనే
- అస్తవ్యస్తం డ్రెయినేజీ వ్యవస్థ
- కొద్దిపాటి వర్షానికే... ట్రాఫికర్
- వర్షాలు పడినప్పుడు మాత్రమే అధికారుల హడావుడి
- తాత్కాలిక చర్యలే, శాశ్వత పరిష్కారానికి అడుగులు ఏవీ?

చిన్నపాటి వర్షానికే విజయవాడ వణుకుతోంది. చినుకుపడితే నగరంలో మురుగు కాల్వలు పొంగిపొర్లుతున్నాయి. రోడ్లు నీట మునుగుతున్నాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలు అవస్థ పడుతున్నారు. మురుగునీటి వ్యవస్థ అంతంతమాత్రంగా ఉంటే.. మరోవైపు అసంపూర్తి పనులు మరింత ఇక్కట్లు కలిగిస్తున్నాయి. వాన నీరు, మురుగు కలవడంతో రహదారులు నిండిపోతున్నాయి. కొద్ది పాటి వర్షానికే ట్రాఫిక్ నిలిచిపోతోంది. ఇలా చినుకు పడితే నగర ప్రజలు వణికిపోతున్నారు. వానలు పడినప్పుడు హడావుడి చేసే పాలకులు, అధికార యంత్రాంగం శాశ్వత పరిష్కార దిశగా అడుగులు వేయడం లేదు.

సాక్షి ప్రతినిధి, విజయవాడ: కొద్దిపాటి వర్షానికే బెజవాడ నీటమునుగుతోంది. భారీ వర్షం వస్తే జనాల కష్టాలు మాటల్లో వర్ణించలేం. ప్రధాన రహదారులన్నీ మోకాలులోతు పైన నీటితో చెరువులను తలపిస్తున్నాయి. వాన ఆగిన తర్వాత నగరవాసులు గమ్యస్థానాలకు వెళ్లాల్సని.. రోడ్డెక్కితే వారి అవస్థలు వర్ణనాతీతం. ప్రజలు రహదార్ల పైకి రాలేని దుస్థితి. ప్రధాన రోడ్లపై గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతోంది. పొరపాటున సందుగొందుల్లోకి వెళితే టూ వీలర్ అయితే బయటికి రాలేని పరిస్థితి. వర్షాలు పడినప్పుడు, నగరపాలక సంస్థ అధికారులు హడావుడి చేసి తాత్కాలిక ఉపశమనం చేయడమేగానీ, శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం అడుగులు వేయకపోవడమే ఈ దుస్థితికి కారణం. ప్రధానంగా నగరానికే తలమానికమైన బందరు రోడ్డు, ఏలూరు రోడ్డు, పాలిక్లిని రహదారులు వాగులను తలపిస్తున్నాయి.



విజయవాడ ఎంజీ రోడ్డులో నిలిచిన వాన నీరు

చినుకుపడితే నగరంలో నీరు నిల్వ ఉండే ప్రాంతాలు ఇవే

- విజయవాడ తూర్పు నియోజక వర్గంలో పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డు, బెంజిసర్కిల్, పటమట లంక అండర్ పాస్, మార్గ్ కృష్ణయ్య, నిర్మల కాన్వెంట్ రోడ్డు, ఆటోనగర్ గేట్, ఆకాశవాణి, ఏపీఐఐసీ కాలనీ, పీఅండ్‌టీ కాలనీ, ఎయిర్ పోర్ట్ కారిడార్, పుల్లేటి కట్ట డ్రెయిన్ సమీప ప్రాంతాలు, బాయన బాపూజీ రోడ్డు, ఆయుష్ ఆస్పత్రి రోడ్డు, జాతీయ రహదారిపై వంతెన పక్కన, రమేష్ ఆస్పత్రి కూడలి, డీవీ మానర్ రోడ్డు వంటి ప్రాంతాల్లో రోడ్లపై నీరు భారీగా నిల్వ ఉంటుంది.
- సెంట్రల్ నియోజకవర్గంలో బందరు రోడ్డు (రాఘవయ్య పార్కు), రామవరప్పాడు రింగ్, మధురానగర్, ఆర్‌యూబీ ప్రాంతాలు, ప్రకాశం రోడ్డు, విజయటాకీస్ సెంటర్, ఆంజనేయ స్వామి గుడి, వేముల శ్యామలాదేవి రోడ్డు, ప్రజా వైద్యశాల, సత్యనారాయణ పురం, స్వర ఆస్పత్రి, భాను నగర్, లోటస్ ల్యాండ్ మార్క్, రామ మందిరం రోడ్డు, వ్యాకరణంవారి వీధి, గాంధీనగర్, ఎన్నార్పీ రోడ్డు, సింగ్‌నగర్ ఆర్‌యూబీ, పటేల్ నగర్, ఎల్‌బీ నగర్ అంతర్గత రహదారులు, రాజీవ్‌నగర్ కట్ట అంతర్గత రోడ్లు, కండ్రిక, సింగ్‌నగర్ మెయిన్‌రోడ్డు, నూజివీడురోడ్డు (బర్మాకాలనీ) వంటి ప్రాంతాలు ప్రధానంగా ప్రభావితమవుతున్నాయి.
- విజయవాడ పశ్చిమ నియోజక వర్గంలో విద్యాధరపురం హెడ్ వాటర్ వర్క్స్‌పక్కన, కుమ్మరిపాలెం సెంటర్, వీఎంసీ మెయిన్ ఆఫీసు అండర్ పాస్ యంత్రాలు, లో బ్రిడ్జి, దుర్గగుడి దిగువ ఉన్నాయి, నగరపాలక సంస్థ అధికారులే 42 ప్రాంతాల్లో వర్షం వస్తే నీరు నిల్వ ఉంటుందని గుర్తించడం గమనార్హం. దీంతో పాటు భవానీపురం సమీపంలో లోతట్టు ప్రాంతాలున్నాయి.

ఎందుకీ దుస్థితి అంటే....

వాన నీరు ముందుగా రోడ్ల వెంట ఉన్న స్ట్రామ్ వాటర్ డ్రెయిన్‌లోకి వెళ్తుంది. అక్కడ నుంచి మేజర్ అవుట్‌ఫాల్ డ్రెయిన్‌లోకి చేరుతోంది. ఈ డ్రెయిన్లు కంటిన్యుటీగా లేవు. నగరంలో ఇప్పుడున్న స్ట్రామ్ వాటర్ డ్రెయిన్లు, అవుట్‌ఫాల్ డ్రెయిన్‌లు సరిపోవడం లేదు. డ్రెయిన్లు ఎప్పుడో నిర్మించినవి కావడం.. అవి తగిన పరిణామంలో లేకపోవడం, చిన్నవిగా ఉండటంతో వర్షం నీరు వేగంగా ప్రవహించడం లేదు. ఎక్కడిక్కడ డ్రెయిన్లపై సిమెంటు నిర్మాణాలు చేపట్టడంతో ఇబ్బందికరంగా మారింది. ప్రధానంగా విజయవాడ పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గంలో అవుట్‌ఫాల్ డ్రెయిన్లు బుడమేరులో కలుస్తాయి, ఇవి ఎప్పుడో నిర్మించినవి కావడంతో ప్రస్తుతం ఉన్న అవసరాలకు సరిపోవడం లేదు.

అసంపూర్తి పనులు

తూర్పులో పుల్లేటి కాల్వ, గుంటతిప్ప కాల్వ పనులు అసంపూర్తిగా ఉండటంతో నీరు బయటికి వెళ్లడం లేదు. నగరంలో అవుట్‌ఫాల్ డ్రెయిన్లు సరిగా పని చేయడం లేదు. దీంతో చిన్నపాటి వర్షానికే రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. రోడ్లపైన మోకాలి లోతుకుపైగా నీరు చేరి గంటల తరబడి నిలుస్తోంది. నగరం ఈ దుస్థితి నుంచి గట్టెక్కాలంటే అవుట్‌ఫాల్ డ్రెయిన్లలో నీరు ప్రవహించేలా ఆధునీకరించాల్సి ఉంది. వర్షం పడినప్పుడు, నగరపాలక సంస్థ అధికారులు తాత్కాలిక చర్యలు చేపట్టి మమ అనిపిస్తున్నా, పూర్తిస్థాయి పరిష్కారం దిశగా అడుగులు వేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది.



బందరు రోడ్డులో నిలిచిన వాన నీరు

టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుదాం

కలెక్టర్ లక్ష్మీశ



ఇగ్నైట్ సెల్‌ను సందర్శించిన కలెక్టర్ లక్ష్మీశ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లాలోని పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని, టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుదామని కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు సూచించారు. జిల్లాలో అత్యంత ప్రాచుర్యం పొందిన కొండపల్లి ఖిల్లా, భవానీ ద్వీపం, గాంధీ హిల్, బీఆర్ అంబేద్కర్ స్మృతివనం, మొగల్రాజపురం గుహలు, మూలపాడు బటర్‌ఫ్లై పార్కు వంటి పర్యాటక ప్రాంతాలతో పాటు కనకదుర్గమ్మ దేవాలయం, గుణదల మేరీమాత, పెనుగంచిప్రోలు తిరుపతమ్మ ఆలయం, వేదాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, జగ్గయ్యపేట సమీపంలోని తిరుమలగిరి వెంకటేశ్వరస్వామి ఆలయం వంటి పర్యాటక, ఆధ్యాత్మిక క్షేత్రాలు ఉన్నాయన్నారు. వీటితో పర్యాటకులను ఆకర్షించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టరేట్‌లో పర్యాటక శాఖ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ఇగ్నైట్ సెల్‌ను శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక, సాంస్కృతిక, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రదేశాలను పర్యాటకులు సందర్శించేలా ప్రత్యేక టూర్ ప్యాకేజీలు అందుబాటులోకి తేవడానికి ఇప్పటికే చర్యలు తీసుకున్నామన్నారు. భవానీ ద్వీపంలో వారాంతాల్లో వినోద, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వివిధ వర్గాల్లో ప్రతిభను వెలికితీసే పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. పర్యాటక శాఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో కార్యాచరణను రూపొందించి ముందడుగు వేయాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప పాల్గొన్నారు.



మహామండపంలో సామూహిక వరలక్ష్మీ వత్రాల్లో భక్తులు

ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

- ఇంద్రకీలాద్రిపై తెల్లవారుజాము నుంచే భక్తుల రద్దీ
- రద్దీ నేపథ్యంలో దర్శన టికెట్లు రద్దు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై వరలక్ష్మీ వత్రాలు ఘనంగా నిర్వహించారు. శ్రావణ మాసంలో అరుదుగా వచ్చే 5వ శుక్రవారం ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను దర్శించుకునేందుకు పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఐదో శుక్రవారం పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఆచరించారు. మహా మండపం ఆరో అంతస్తులో వేదికపై అమ్మవారి ఉత్సవమూర్తికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వరలక్ష్మీ వ్రతాలు జరుపుకొన్నారు. రూ. 1500 టికెటుపై ఆర్జిత సేవగా నిర్వహించిన వరలక్ష్మీ వ్రతంలో 87 మంది మహిళలు పాల్గొన్నారు. అనంతరం ఉచిత సేవగా నిర్వహించిన వరలక్ష్మీ వ్రతంలో 570కి పైగా మహిళలు అమ్మవారికి పూజలు జరిపించుకున్నారు. వీరిని రూ.100 క్యూలైన్‌లో అమ్మవారిని దర్శించుకునేందుకు అనుమతించారు. సర్వ దర్శనానికి రెండు గంటల సమయం పట్టగా భక్తుల రద్దీ నేపథ్యంలో దర్శన టికెట్లను రద్దు చేశారు.

నిద్ర చేయడానికొచ్చి శాశ్వత నిద్రలోకి..

- ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ
- మూడు నెలల చిన్నారి సహా తల్లి మృతి
- బాబు పుట్టాడని పిన్ని ఇంటికి నిద్ర చేయడానికి వచ్చిన బాలింత

కంచికచర్ల: కొడుకు పుట్టాడని చిన్నమ్మ ఇంట్లో నిద్ర చేయటానికి వచ్చిన ఓ బాలింత, మూడు నెలల కుమారుడు శాశ్వత నిద్రలోకి వెళ్లిపోయారు. రోడ్డు ప్రమాదంలో తల్లీకుమారుడు దుర్మరణం చెందగా మరొక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. విషాద ఘటన శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా కంచకచర్ల మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రం ఎ.కొండూరుకు చెందిన నాగబత్తుల చైతన్యకు విజయవాడకు చెందిన నవీన్‌తో ఏడాది క్రితం వివాహమైంది. అతను విజయవాడలోని ఓ సినిమా థియేటర్‌లో పని చేస్తుంటాడు. వారికి మగ బిడ్డ పుట్టగా ఆర్జిక్ చైతన్య అని నామకరణం చేశారు. చైతన్య కంచికచర్ల మండలం కీసరలో నివసిస్తున్న పిన్ని ఇంట్లో నిద్రచేసేందుకు మూడు నెలల బాబుతో కలసి బస్సులో వచ్చింది. కీసర సెంటర్‌లో బస్సు దిగానంటూ పిన్నికి ఫోన్ చేసింది. ఆమె చైతన్యను తీసుకురావాల్సిందిగా పొరుగింట్లో ఉండే శ్రీకాంత్ అనే వ్యక్తిని కోరింది. వెంటనే బస్టాప్‌నకు వెళ్లిన శ్రీకాంత్ తల్లీబిడ్డను బైక్‌పై ఎక్కించుకుంటున్నాడు. అదే సమయంలో



కీసరలో లారీ ఢీకొనగా మృతి చెందిన చిన్నారి



చిన్నారి తల్లి చైతన్య (ఫైల్)

విజయవాడ వైపు నుంచి హైదరాబాద్ వైపునకు వేగంగా వెళ్తున్న లారీ వీరి బైక్‌ను ఢీకొట్టింది. ఘటనలో చిన్నారి ఆర్జిక్ అక్కడికక్కడే మరణించాడు. చైతన్య, శ్రీకాంత్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు వారిని హైవే అంబులెన్స్‌లో నందిగామ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చైతన్య మృతి చెందింది. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. లారీడ్రైవర్ పరారయ్యాడు. పోలీసులు లారీని స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఆహారం కల్తీ.. ఆరోగ్యం అంతే

- జీర్ణకోశ వ్యాధులతో పాటు, క్యాన్సర్‌కు దారితీస్తున్న వైనం
- గుండెపోటు, మెదడుపోటు కూడా...
- ఆహార నియమాలు తప్పనిసరి అంటున్న వైద్యులు



లబ్బీపేట(విజయవాడతూర్పు): కల్తీ ఆహారం... ప్రజలను అనారోగ్యం పాల్జేస్తోంది. నగరంలోని హోటల్స్ నుంచి రెస్టారెంట్‌ల దాకా, కార్పొరేట్ స్వీట్స్ షాపుల నుంచి రోడ్డు పక్కన అమ్మే పానీపూరి బళ్ల వరకూ అన్నీ కల్తీ జరుగుతున్నాయి. వాడిన నూనెనే ఐదారుసార్లు వాడటం, రంగు, రుచికోసం రసాయనాల వినియోగం వంటి వాటితో ప్రజలను అనారోగ్యం పాల్జేస్తున్నాయి. సమయపాలన లేని ఆహార అలవాట్లు కొంపముంచుతున్నాయి.

అప్రమత్తం కాకుంటే పెనుముప్పే

అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా రెస్టారెంట్‌లు, ఫుడ్ కోర్టుల్లో బిర్యానీలు లాగించేస్తుండటంతో తొలుత జీర్ణాశయ వ్యాధులు, అనంతరం ప్రాణాపాయ స్థితికి దారితీస్తున్నాయి. ఇటీవల నగరంలో నమోదవుతున్న, లివర్ సిర్రోసిస్, పాంక్రియాటైటీస్, క్యాన్సర్ కేసులు చూస్తుంటే ఆందోళన కలిగిస్తున్నాయి. నాలుగు పదుల వయస్సులోనే జీర్ణాశయ, పెద్దపేగు, లివర్ క్యాన్సర్ సోకుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రిల్లో ఈ రకం వ్యాధులే ఎక్కువగా వస్తున్నాయి. అన్నవాహిక క్యాన్సర్‌లు కూడా నమోదవుతున్నాయి. ఇప్పటికైనా అప్రమత్తం కాకుంటే రానున్న కాలంలో పెనుముప్పు పొంచి ఉన్నట్లు హెచ్చరిస్తున్నారు.

ఇవే నిదర్శనం

- గాంధీనగర్‌కు చెందిన 40 ఏళ్ల వ్యాపారి అర్ధరాత్రి వరకూ బిజినెస్ వ్యవహారాలు చూస్తుంటారు. అనంతరం తరచూ స్నేహితులతో కలిసి బయట ఎక్కువగా నాన్‌వెజ్ వంటకాలు తింటుంటారు. ఇటీవల తరచూ కడుపునొప్పి రావడం, అరుగుదల తగ్గడంతో వైద్యుని వద్దకు వెళ్లారు.అక్కడ పరీక్షలు చేసి జీర్ణాశ్రయ క్యాన్సర్ వచ్చినట్లు నిర్ధారించారు.
- కానూరుకు చెందిన ఓ ఉద్యోగి వారంలో నాలుగు రోజులు బయట హోటళ్లలో భోజనం చేస్తుంటారు. నాన్‌వేజ్, బిర్యానీలు లాగించేస్తుంటారు. దీంతో అతనికి తరచూ కడుపునొప్పితో పాటు, విరోచనంలో రక్తం పడటంతో అనుమానం వచ్చి వైద్యుడిని సంప్రదించారు. పెద్ద పేగు క్యాన్సర్‌గా నిర్ధారించారు.

వీరద్దరే కాదు.. ఇటీవల వైద్యులను సంప్రదిస్తున్న వారిలో పెద్దపేగు, జీర్ణాశయ, లివర్ వ్యాధులు ఎక్కువగా వస్తున్నట్లు చెపుతున్నారు. అందుకు కల్తీ ఆహారమే కారణంగా పేర్కొంటున్నారు.

జీవనశైలి వ్యాధులకు దారి తీస్తున్న వైనం

ఆహార నియమాలు పాటించక పోవడంతో ఒబెసిటీకి దారితీసి క్రమేణా జీవనశైలి వ్యాధులకు దారి తీస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. అలాంటి వారిలో మధుమేహం, రక్తపోటుతో పాటు, హైపో థైరాయిడ్ వంటి వ్యాధులు సోకుతున్నట్లు చెబుతున్నారు. ప్రతి ఒక్కరూ ఆహార నియమాలు పాటించడంతో పాటు, రెగ్యులర్‌గా వ్యాయామం చేయడం ఎంతో ముఖ్యమంటున్నారు. ఈ విషయంలో అప్రమత్తం కాకుంటే రానున్న రోజుల్లో వ్యాధుల ముప్పు పొంచి ఉన్నట్లు వైద్యులు హెచ్చరిస్తున్నారు.

కొంపముంచుతున్న కల్తీ

నాన్‌వెజ్ వంటకాలు ఆకర్షణీయంగా కనిపించేందుకు రసాయనాలు కలిసిన కారంపొడులు ఎక్కువగా వాడుతుంటారు. మృతజంతువుల కొవ్వు నుంచి తయారు చేసిన కల్తీ నూనెలు వినియోగించి వంటలు చేస్తుండటంతో జీర్ణకోశ వ్యాధులు పెరుగుతున్నట్లు చెబుతున్నారు. అందుకు ఫుడ్ కంట్రోల్ శాఖ వారు నిర్వహించిన తనిఖీల్లో విస్తుపోయే అంశాలు వెలుగు చూశాయి. మాంసాన్ని నిల్వ ఉంచి వంటలు చేయడం, వాడిన నూనెనే మళ్లీ, మళ్లీ వడపోసి వాడటం వంటివి చేస్తున్నట్లు చెపుతున్నారు. బయట ఆహారం తినడం తగ్గించడం ఎంతో ఉత్తమం అని వైద్యులు సూచిస్తున్నారు. జీర్ణకోశ, పెద్దపేగు, అన్నవాహిక క్యాన్సర్‌లకు కల్తీ ఆహారమే ప్రధాన కారణం అంటున్నారు.

అనేక లోపాలు గుర్తించాం



విజయవాడలో నిర్వహించిన తనిఖీల్లో అనేక లోపాలు గుర్తించాం. హోటళ్లు, రెస్టారెంట్‌లలో వండిన రైస్, చికెన్, మటన్ వంటి వాటిని సైతం డీప్ ఫ్రిజ్‌లలో పెట్టి, మళ్లీ వాటిని వాడుతున్నారు. మితిమీరిన రసాయనాలు కలిసిన రంగులను ఆహార పదార్థాల తయారీకి వినియోగిస్తున్నట్లు గుర్తించారు. ముఖ్యంగా కాలపరిమితి ముగిసిన సరుకులను కూడా ఆహారం తయారీకి వాడుతున్నారు. బ్యాకరీ ప్రొడక్ట్స్‌పై సరైన లేబుల్స్ లేని విషయాన్ని తనిఖీల్లో గుర్తించాం. అంతేకాకుండా వంటనూనెనే రీ యూజ్ చేస్తున్నారు. అలా చేస్తే ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు.

–పూర్ణచంద్రరావు, జాయింట్ ఫుడ్ కంట్రోలర్, ఏపీ

అత్యవసరమైతేనే బయట తినాలి



ఇటీవల కాలంలో జీర్ణాశయ, పెద్దపేగు క్యాన్సర్‌లు పెరిగాయి. అందుకు కల్తీ ఆహారం. నాన్‌వెజ్ ఎక్కువగా తీసుకోవడం కూడా కారణంగా చెప్పవచ్చు. ఆహార పదార్థాలు కల్తీ అవుతున్న నేపథ్యంలో అత్యవసరమైతేనే బయట తినాలి. మాంసాహారంలో కలిపే రసాయనిక రంగులు క్యాన్సర్‌కు దారితీస్తున్నాయి. మహిళల్లో శారీరక శ్రమ తగ్గడంతో రొమ్ము క్యాన్సర్‌తో పాటు, గర్భాశయ క్యాన్సర్ కేసులు అధికమయ్యాయి. పట్టణ వాసుల్లో ఎక్కువగా నమోదవుతున్నాయి. క్యాన్సర్‌ను ముందు జాగ్రత్తలతో నివారించగలుగుతాం.

–డాక్టర్ సుబ్బారావు, క్యాన్సర్ వైద్య నిపుణులు

ఈపీటీఎస్‌లో సమాచార నిక్షిప్తంపై దృష్టి పెట్టండి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): వివిధ శాఖలు, విభాగాల అంతర్గత పాలనతో పాటు నిర్ణయం తీసుకునే సామర్థ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో రియల్‌టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్‌టీజీఎస్) రూపొందించిన ఎంప్లాయీ పెర్ఫార్మెన్స్ ట్రాకింగ్ సిస్టమ్ (ఈపీటీఎస్) పోర్టల్‌లో సమాచారాన్ని ఎప్పటికప్పుడు నిక్షిప్తం చేయడంపై దృష్టిపెట్టాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ఈపీటీఎస్ పోర్టల్‌లో సమాచారం అప్‌లోడ్ ప్రగతిపై కలెక్టర్ లక్ష్మీశ.. కలెక్టరేట్ సెక్షన్ల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లతో పాటు శాఖలవారీగా జిల్లాస్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు డేటా అప్‌లోడ్‌పై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, కలెక్టరేట్ ఏవో ఎ.శ్రీనివాస్‌రెడ్డి, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ పి.సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం: కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం రోడ్డులో శుక్రవారం తెల్లవారు జామున జరిగింది. సేకరించిన వివరాల మేరకు స్థానిక ఆర్టీసీ బస్ డిపో సమీపంలోని ప్రసాద్ నగర్‌లో నివాసం ఉంటున్న బత్తుల దుర్గారావు(50) లారీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తాడు. కుటుంబ సమస్యలపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు మద్యం మత్తులో పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. అతనిని ఎవరూ పట్టించుకోలేదు. తెల్లవారు జామున పవిత్ర సంగమం వెళ్లే రోడ్డులో ఉన్న చెట్టుకు తన లుంగీతో ఉరేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



సర్వర్ మొరాయింపు.. సాగని రిజిస్ట్రేషన్లు

- మూడు రోజులుగా సాంకేతిక సమస్యతో ఇబ్బందులు
- పట్టించుకోని ప్రభుత్వం, అధికారులు



కంకిపాడు సబ్ రిజిస్ట్రారు కార్యాలయం

కంకిపాడు: సర్వర్ మొరాయింపుతో రిజిస్ట్రేషన్‌లు నిలిచిపోతున్నాయి. స్లాట్ బుకింగ్స్ జరగకపోవటంతో రోజుల తరబడి రిజిస్ట్రేషన్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. మూడు రోజులుగా సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నా ప్రభుత్వం, అధికారులు ఏ ఒక్కరూ సమస్యను పట్టించుకోకపోవటంతో రిజిస్ట్రేషన్‌లకు వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కృష్ణాజిల్లా వ్యాప్తంగా 13 సబ్ రిజిస్ట్రారు కార్యాలయాలు ఉన్నాయి. అవనిగడ్డ, బంటుమిల్లి, చల్లపల్లి, గుడివాడ, కానుమోలు, కౌతవరం, మొవ్వ, పామర్రు, పెడన, మచిలీపట్నం, గన్నవరం, కంకిపాడు, ఉయ్యూరు సబ్ రిజిస్ట్రారు కార్యాలయాల్లో మూడు రోజులుగా సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. మధ్యాహ్నం 12 గంటలు దాటే వరకూ రిజిస్ట్రేషన్ శాఖ వెబ్‌సైట్ తెరుచుకోవటం లేదు. ఈ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసి స్లాట్ బుక్ చేస్తేనే కానీ స్థలాల రిజిస్ట్రేషన్‌లు, మార్టిగేజ్, ఇతర రిజిస్ట్రేషన్ కార్యాలయ సేవలు అందుబాటులోకి రావు. అయితే సర్వర్ మొరాయిస్తుండటంతో ఆయా సేవలు పొందేందుకు రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చే ప్రజలు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. డాక్యుమెంట్ రైటర్ల కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్స్ చేయించుకునేందుకు నానా పాట్లు పడుతున్నారు.

ఖాళీగా దర్శనమిస్తున్న కార్యాలయాలు

శ్రావణమాసం కావటంతో మంచి రోజులు అని ఎక్కువ మంది ప్రజలు తాము కొనుగోలు చేసిన స్థలాలను రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. కొద్ది రోజులుగా రియల్ వ్యాపారం మందకొడిగా సాగుతోంది. స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు ఆశించిన స్థాయిలో జరగటం లేదు. అయితే జరిగే అరకొర రిజిస్ట్రేషన్‌లు సైతం సకాలంలో జరగటం లేదని ప్రజలు వాపోతున్నారు. వెబ్‌సైట్ మొరాయింపుతో దస్తావేజులు సిద్ధం చేసుకుని, చలానాలు చెల్లించి స్లాట్‌బుకింగ్స్ కోసం రోజంతా ఎదురుచూడాల్సి వస్తోందని చెబుతున్నారు. దీంతో మధ్యాహ్నం వరకూ మూడు రోజులుగా కార్యాలయాలు జనం లేక వెల వెల బోతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రిజిస్ట్రేషన్ శాఖ వెబ్‌సైట్ తరచూ మొరాయిస్తుంది. సాంకేతిక సమస్యలు తలెత్తుతుండటంతో రిజిస్ట్రేషన్ సేవలు సజావుగా అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తరచూ సర్వర్ సమస్యలు నెలకొంటున్నా అటు అధికారులు, ఇటు ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండటం పట్ల ప్రజలు పెదవి విరుస్తున్నారు. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా సేవలు మెరుగ్గా అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అవగాహనతో దోమల నివారణ

డీఎంహెచ్ఓ డాక్టర్ మాచర్ల సుహాసిని



ట్రాక్టరు టైరులో దోమల లార్వాను ప్రజలకు చూపిస్తున్న డీఎంహెచ్ఓ మాచర్ల సుహాసిని

లబ్బీపేట(విజయవాడతూర్పు): వర్షాకాలంలో నీరు నిల్వ లేకుండా చూడటం ద్వారా దోమలను నివారించవచ్చునని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాచర్ల సుహాసిని అన్నారు. ఆమె శుక్రవారం రామలింగేశ్వర నగర్, కళానగర్ ప్రాంతాల్లో నిర్వహించిన డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటినీ సందర్శించి దోమలు వృద్ధి చెందే ప్రాంతాలను గుర్తించి ప్రజలకు అవగాహన కలిగించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దోమలను నియంత్రించాలంటే నీరు నిల్వ ఉండకుండా పాత టైర్లు, పాత సామాన్లు, తప్పనిసరిగా బోర్లించుకోవాలన్నారు. అక్కడే ఉన్న పాత టైర్లను చూపించి వాటిలో ఉన్న నిల్వ నీటి లోని లార్వాను చూపించి, దోమల అభివృద్ధికి ఇవే ప్రధాన కారణమన్నారు. ఇళ్లలోని రిఫ్రిజిరేటర్‌లు, పూలకుండీల్లో కూడా నీరు లేకుండా చూడాలన్నారు. మరో వీధిలో ఖాళీ స్థలంలో ఉన్న పెద్ద ట్రాక్టర్ టైరులో ఉన్న నిలువ నీటిలో ఉన్న లార్వాను చూపించి, ఆ టైర్ లో ఉన్న నీటిని పూర్తిగా తొలగించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సందీప్, ఏఎంఓ సూర్య నాయక్, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసరావు, సూపర్‌వైజర్ జగదీష్, ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు, పీడీపీ వర్కర్లు పాల్గొన్నారు.

విద్యుత్ విజిలెన్స్ విస్తృత తనిఖీలు



సమావేశంలో మాట్లాడుతున్న విజయకుమారి

భవానీపురం(విజయవాడపశ్చిమ): విద్యుత్ శాఖ విజిలెన్స్ విభాగం, ఆపరేషన్ విభాగం, ఎన్టీఆర్ జిల్లా పర్యవేక్షణాధికారి టి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో విజయవాడ టౌన్ డివిజన్ పరిధిలోగల గొల్లపూడి సెక్షన్‌లో శుక్రవారం విస్తృత తనిఖీలు చేపట్టినట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (విజిలెన్స్) పి.విజయకుమారి, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.రవీంద్రబాబు పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో 48 మంది అధికారులు, 96 మంది సిబ్బంది 48 బృందాలుగా ఏర్పడి 3,958 సర్వీసులు తనిఖీ చేశారు.

అనుమతి ఇచ్చిన లోడ్ కంటే అదనంగా విద్యుత్ వాడుతున్న 98 మందికి రూ.3,46,000 అపరాధ రుసుము విధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు వారి విద్యుత్ మీటర్లకు తప్పనిసరిగా సీలు ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఒక వేళ సీలు లేకపోయినా, తుప్పు పట్టి ఊడిపోయినా వెంటనే సంబంధిత విద్యుత్ సిబ్బందికి రాతపూర్వకంగా తెలియజేయాలని సూచించారు.

విద్యుత్ చౌర్యం సామాజిక నేరం

సీలు లేకపోవడం, ఉద్దేశపూర్వకంగా తొలగించడం, గాట్లు పెట్టడం వంటివి విద్యుత్ చౌర్యంగా పరిగణించి కేసులు నమోదు చేస్తారని ఈఈ విజయకుమారి హెచ్చరించారు. భారత విద్యుత్ చట్టం సెక్షన్ 135 ప్రకారం పనిచేయని మీటరు నుంచి విద్యుత్ వాడుకున్నా, ఉండవలసిన మీటర్ బదులుగా వేరే మీటరు పెట్టినా విద్యుత్ చౌర్యం కింద వస్తుందని వివరించారు. మొదటి తప్పిదానికి కాంపౌండింగ్ పద్ధతిలో అపరాధ రుసుము చెల్లిస్తే కేసు నుంచి విడిపిస్తారని, రెండవ సారి కూడా అదే తప్పు చేస్తే అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపి కఠిన చర్యలు తీసుకుంటారని చెప్పారు. అపరాధ రుసుము చెల్లించలేని పరిస్థితుల్లో రెవెన్యూ రికవరీ చట్టం ద్వారా ఆస్తులు జప్తు చేస్తారని అన్నారు. మొదటిసారికి మూడు రెట్లు, రెండవసారికి ఆరు రెట్లు జరిమానా విధించే అవకాశం విద్యుత్ చట్టంలో ఉందని తెలిపారు. విద్యుత్ చౌర్యం సామాజిక నేరమని, విద్యుత్ చౌర్యంపై ఫిర్యాదుల పూర్తి వివరాలతో 83310 20537, 8331014951 నంబర్లకు నేరుగా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించవచ్చని అన్నారు. తమకు అందిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ దాడుల్లో డీఈఈలు ఎంవీవీ రామకృష్ణ, నాగేశ్వరరావు, ఆపరేషన్ డీఈఈ ఓ.బసవరాజు, ఏఈఈ వైవీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

PLOT FOR SALE

- VJA పెనమలూరు మండలం పోరంకి వరంలో రామాలయం ఎదురు రోడ్డులో 7 సెంట్లు కాళీస్థలం అమ్మబడును. నార్త్ & ఈస్ట్ ఫేసింగ్ ఫోన్ ✆ 8885107329

Services

MATRIMONIAL

- మీ జీవిత భాగస్వామి దూరమయ్యారని చింతించకండి. మీ జీవితంలో వెలుగులు నింపడానికై 1వ, 2వ అన్ని కులాల వివాహ సంబంధాలకై సంప్రదించండి సెల్: 8341220970

Wanted

WANTED

- బజాజ్ ఫైనాన్స్ అనుబంధ సంస్థ నందు అనుభవం గల ఫిమేల్ టెలీకాలర్స్ కావలెను. 1 Year Exp. మరియు రికవరీ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను ✆ 90309 56555
- విలేజ్ కో-ఆర్డినేటర్ ప్రోగ్రాం, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం. Qly: ఇంటర్ / డిగ్రీ. ఆల్ AP. జీతం: 15,000/- ✆ 94948 79018 / 70130 52798
- BMR ARNIKA SILVER JEWELLERY, M.G.Road, Vijayawada, Wanted Employees Sales Executive (M&F), Manager, Welcome Girl, Cashier, Interview -24-08-2025 10AM, Mango Hotels, VYBrant, MG Road, Vijayawada. Call: 91199 11956, 80085 26933.
- VJA, గవర్నర్‌పేటలోని దంత వైద్యశాల నందు అసిస్టెంట్లుగా పనిచేయుటకు 10th పాస్/ఫెయిల్ అయిన 30 సం॥లోపు స్త్రీ అభ్యర్థులు కావలెను. సంప్ర : ✆ 98496 79454
- Doctors Chamber available for M.D. / MBBS & Radiologist at Dr. A.K. Clinic, Currency Nagar, VJA & Markeing Executives MBA / PG. ✆ 70751 77718 / 23
- విజయవాడలో వ్యాన్, కార్లు నడుపుటకు అనుభవం గల డ్రైవర్లు కావలెను. సంప్ర: ✆ 80084 66998
- Hyderabad ప్రక్కన నాగర్‌కర్నూల్ జిల్లా యందు ఇంటి దగ్గర ఉండుటకు వాచ్ మాన్ కావలెను. జీ : 15,000/-, రూం+ఫుడ్ ఫ్రీ. ఫోన్ : 97014 39334, నో బ్రోకర్స్.
- Hyderabad యందు ఇంటి పని చేయుటకు (ఆడ) పనిమనిషి కావలెను. జీ : 13,000/- టు 15,000/-, రూం+ఫుడ్ ఉచితం. ఫోన్ 97014 39334, నో బ్రోకర్స్.
- Wanted Accounts Executive to work a reputed company at Vijayawada. Mini. 2 to 3year experience in tally. Cont: 9133399257
- తన్మయీ ఓల్డేజ్‌హోమ్, విజయవాడ. పెద్దవారికి సేవచేయుటకు అనుభవంగల ఆడ, మగ వర్కర్లు, వంటమనుషులు కావలెను. వ॥ 20-50 సం. 9652423559, 7093911010, 9573000987
- కన్సల్టెన్సీ కాదు.VIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటవారు,RMP &డాక్టర్స్ కావలెను. జీ: 15వేలు -40వేలు,ఫ్రీరూం+భోజనం.Hyd.9014885406
- త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఫ్రీ వసతి, ఫుడ్. జీ : 18K. Ph: 9640400073, 9160900024

గమనిక

ఎవరిదో ఈ పాపం



అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడసెంట్రల్): కన్నతల్లి కమ్మని కౌగిలో ఉండాల్సిన ఆ పసికందు... చెత్త చెదారాల నడుమ.. కారు చీకటిలో దోమలు, పురుగుల కాట్లకు గురై గుక్క పట్టి ఏడుస్తోంది. మానవత్వం విలువలు మంట గలిపేలా ఉన్న ఈ ఘటన అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నందమూరి నగర్, షణ్ముఖ సాయినగర్ ప్రాంతంలో బుడమేరు వెంబడి ఉన్న గేదెల షెడ్డు పక్కన ఓ పసికందు ఏడుపు వినబడటంతో అక్కడ ఉన్న నాగరాజు అనే పాడి రైతు వెళ్లి చూడగా మూడు నెలల వయసున్న పసికందు చెత్తకుప్పలో ఏడుస్తూ కనిపించింది. అతను ఆ పాపను బయటకు తీసి సింగ్‌నగర్ పోలీసులకు సమాచారం అందించారు. సింగ్‌నగర్ సీఐ వెంకటేశ్వర్లు ఘటనా స్థలానికి చేరుకుని పసికందుకు స్థానిక మహిళలతో పాలు పట్టించారు. ఆ చిన్నారి ఒంటిపై దోమల పురుగులు కుట్టిన గాయాలు ఉండటంతో చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనా స్థలంలో సీసీ కెమెరాలు పరిశీలించి ఎవరు ఈ అఘాయిత్యానికి పాల్పడి ఉంటారో తెలుసుకుంటామని, అప్పటివరకు చైల్డ్ వెల్ఫేర్ వారికి పాపను అప్పగిస్తామని సీఐ తెలిపారు.

గ్రేడ్- 2 మున్సిపాలిటీగా ఉయ్యూరు

ఉయ్యూరు: ఉయ్యూరు నగర పంచాయతీని గ్రేడ్- 2 మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. 2021 నుంచి 2025 మధ్య కాలంలో మున్సిపాలిటీకి పెరిగిన ఆదాయ వనరుల నేపథ్యంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

నగర పంచాయతీ నుంచి..

మేజరు పంచాయతీగా ఉన్న ఉయ్యూరును 2011లో నగర పంచాయతీగా (గ్రేడ్- 3)గా మార్చారు. అప్పటి నుంచి ఉయ్యూరు పట్టణ వాసులకు మున్సిపల్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. పెరుగుతున్న జనాభా, ఆదాయ వనరులు, కల్పించాల్సిన మౌలిక వసతుల నేపథ్యంలో నగర పంచాయతీని గ్రేడ్-2గా అప్‌గ్రేడ్ చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. మున్సిపల్ శాఖ డైరెక్టర్, కమిషనర్ సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు. ఈ నివేదికపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం గ్రేడ్- 2 మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేస్తూ జీఓ జారీ చేసింది.

ఇంట్లో చెప్పకుండా బందరు బీచ్‌కి వెళ్లిన మైనర్లు

- పటమటకు చెందిన నలుగురు బాలుర దుస్సాహసం
- గంటల వ్యవధిలో ఛేదించిన పటమట పోలీసులు



ఇంట్లో చెప్పకుండా బందరు వెళ్లిన బాలురను తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

పటమట(విజయవాడతూర్పు): సముద్రంపై మోజుతో ఇంట్లో చెప్పకుండా సైకిళ్లు వేసుకుని బందరుబీచ్‌కి వెళ్లిన నలుగురు మైనర్ బాలుర ఆచూకీని పటమట పోలీసులు గంటల వ్యవధిలో ఛేదించారు. పటమటకు చెందిన నలుగురు మైనర్ బాలురు పవన్ కుమార్ (9వ తరగతి), పెద్దపల్లి శశిధర్ (9వ తరగతి), మురపాక కార్తీక్ (8వ తరగతి), తాడేపల్లి నిక్కీ (9వ తరగతి) స్థానికంగా గోవిందరాజులు మున్సిపల్ పాఠశాలలో చదువుతున్నారు. గురువారం సాయంత్రం పాఠశాల నుంచి బయటకు వచ్చిన తర్వాత అందరూ కలిసి బందర్ బీచ్‌కి వెళదామని అనుకున్నారు. గురువారం రాత్రి 9 గంటలకు నలుగురు బాలురు వారి వారి ఇళ్లలో నుంచి బయటకు వచ్చి పటమటలోని ఓ పార్క్ లో రాత్రి 11 గంటల వరకు ఉన్నారు. అనంతరం రెండు సైకిళ్లపై నలుగురు కలిసి బందర్ బీచ్‌కి వెళ్లారు. అర్ధరాత్రి అయినా పిల్లలు ఇంటికి రాకపోవడంతో వారి తల్లితండ్రులు ఎంత గాలించినా ఆచూకీ తెలియలేదు. దీంతో శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో వారు పటమట పోలీసులను ఆశ్రయించారు. సెంట్రల్ ఏసీపీ దామోదర్ సూచనల మేరకు పటమట సీఐ పవన్ కిషోర్ ఆధ్వర్యంలో బాలుర ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సీసీ ఫుటేజీల ఆధారంగా సైకిళ్ల మీద ఆటోనగర్ నుంచి బందరు రోడ్డులోకి వెళ్లినట్టు గుర్తించారు. వరుసగా సీసీ కెమెరాల ఫుటేజ్ పరిశీలించి బందరు వెళ్లినట్టు గుర్తించారు. వెంటనే పటమట పోలీసులు బందరు బీచ్‌కి వెళ్లారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు బాలుర ఆచూకీని కనిపెట్టి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం బాలురను పటమట స్టేషన్‌కు తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. గంటల వ్యవధిలో బాలుర ఆచూకీని కనిపెట్టిన సిబ్బందిని సీఐ పవన్ కిషోర్ అభినందించారు.

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

గుడివాడరూరల్: రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే ఎస్ఐ మెహబూబ్ షరీఫ్ శుక్రవారం తెలిపారు. గుడివాడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోని దోసపాడు–ఇందుపల్లి రైల్వేస్టేషన్‌ల మధ్యలో గుర్తు తెలియని రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడని చెప్పారు. ఎస్ఎల్‌సీ అనే కంపెనీలో పని చేస్తున్నట్లు, అతని పేరు కృష్ణమూర్తి అని ఐడీ కార్డు మృతుని జేబులో దొరికిందన్నారు. మృతుని వివరాలు తెలిసిన వారు సెల్: 9440627570లో సంప్రదించాలని కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్ఐ మెహబూబ్ తెలిపారు.

విద్యుదాఘాతానికి గురై ఎలక్ట్రీషియన్ దుర్మరణం

చల్లపల్లి: విద్యుత్ స్తంభంపై షాక్‌కు గురై కిందపడి ఎలక్ట్రీషియన్ మృతి చెందిన ఘటన మండలంలోని యార్లగడ్డలో శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన బండారు బుజ్జి(48) యార్లగడ్డ పంచాయతీ కార్యాలయంలో వీధిలైట్ల ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. సర్వీసు వైరు విద్యుత్ తీగలకు కట్టే క్రమంలో ఎల్‌టీ లైను ఆపి స్తంభం ఎక్కి వైరు చుడుతుండగా పైనున్న మెయిన్ లైన్ తగిలి కరెంటు షాక్‌కు గురయ్యాడు. దాంతో అక్కడ నుంచి కింద పడిపోయాడు. చల్లపల్లి ఆసుపత్రికి తీసుకువెళుతుండగా, మార్గంమధ్యలో 108 వాహనం వచ్చి పరీక్షించగా అప్పటికే అతను మృతి చెందినట్లు నిర్ధారించారు. కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం బుజ్జి మృతదేహాన్ని అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

రికవరీ ఆఫీసర్-I వారి కార్యాలయం

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్
31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020.
ఇ-మెయిల్ ఐడి: ro1.drt_vskp@outlook.com. ఫోన్: 0891-2957044

ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు
(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)
R.P. No. 316 of 2024 in OA No. 902 of 2020

కెనరా బ్యాంక్, మధురానగర్ బ్రాంచ్, విజయవాడ, కృష్ణా జిల్లా వర్సెస్ శ్రీ మల్లెల గోపాల రత్నయ్య & ఇతరుల మధ్యనున్న O.A. No.902/2020 [illegible] ... 22.05.2024 [illegible]

2. [illegible] రూ.22,15,453.34 పై [illegible] R.P. No.316/2024 [illegible]

(CD-1) శ్రీ మల్లెల గోపాల రత్నయ్య, తండ్రి : శ్రీ వెంకటేశ్వరరావు, 1-184, [illegible] కృష్ణా జిల్లా-521230.

(CD-2) శ్రీమతి [illegible], భర్త : శ్రీ మల్లెల గోపాల రత్నయ్య, డి.నెం.31-2-121, RT. నగర్, [illegible], విజయవాడ, కృష్ణా జిల్లా 520013.

3. తేది 24.07.2025 [illegible] రూ. 38,62,685.37 [illegible]

4. [illegible] https://www.bankeauctions.com [illegible]

బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 25.09.2025, సా. 4 గం.ల వరకు | వేలం తేది: 29.09.2025

షెడ్యూలు/వివరం	ఆస్తి యొక్క విస్తీర్ణం	రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల	వేలం సమయం*
షెడ్యూల్ ఆస్తి	[illegible] ఫ్లాట్ నెం.301 [illegible] 107 [illegible] 30 [illegible] మొత్తం 677 [illegible]	రూ. 20,31,000/-	రూ. 2,03,100/-	రూ. 10,000/-	ఉ॥ 11.00 గం. - మ॥ 12.00 గం.వరకు

* [illegible]

5. సర్వీస్ ప్రొవైడర్ [illegible] https://www.bankeauctions.com [illegible] మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, [illegible] శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222, ఇ-మెయిల్: andhra@c1india.com

6. [illegible] https://www.bankeauctions.com [illegible]

7. [illegible] ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ, IFSC Code:CNRB0006682 [illegible] 28.09.2025 [illegible]

8. [illegible] శ్రీ నాగరాజ్ [illegible] (మొబైల్ నెం. 83310 11695), ఇ-మెయిల్ ఐడి: armvij@canarabank.com [illegible]

షెడ్యూలు ఆస్తులు వివరములు షెడ్యూల్ ఆస్తులు "బి"

ఐటమ్ నెం.1: [illegible] నెం. 2880/2017, తేది 10.04.2017 [illegible] శ్రీ మల్లెల గోపాల రత్నయ్య & శ్రీమతి [illegible] [illegible]

[illegible] తేది. 12.08.2025 న [illegible]

(అధీకృత ఆఫీసర్), రికవరీ ఆఫీసర్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

కెనరా బ్యాంక్ Canara Bank (Syndicate)

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీస్, డి.నెం.54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మీ అవెన్యూ, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్: 8331011695.
ఇ-మెయిల్ : armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

కెనరా బ్యాంక్ ఏ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడ [illegible] తేది. 10.09.2025న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అను ప్రాతిపదికన విక్రయించబడును [illegible]

ఇ-వేలం తేది & సమయం : తేది.10.09.2025, ఉ॥02.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసే వరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపులతో) ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది : 10.09.2025, మ॥ 02.00 గం॥ల లోపు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/ NEFT ద్వారా తేది: 10.09.2025, మ॥ 02.00 గం.లలోగా పొందుపరచి జమ చేయాలి.

ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడకు బదిలీ చేయడమైనవి)	ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లలో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
గవర్నర్‌పేట బ్రాంచ్, విజయవాడ మెస్సర్స్ వాసవీ పవర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ : శ్రీ సజ్జవు రామయ్య బకాయి మొత్తం : రూ.19840.54 లక్షలు + వడ్డీ + ఇతర ఖర్చులు	ఆస్తి నెం.1: డాక్యుమెంట్ నెం.1517/1994 ప్రకారం శ్రీ ఎస్. కిరణ్ కుమార్ గారికి చెందిన షెడ్యూలు ఆస్తి: విజయవాడ, ఇబ్రహీంపట్నం – 521456, ఆర్.ఎస్.నెం.288/ఏ, డి.నెం.4-13 వద్ద 290.40 చ॥గజాల విస్తీర్ణంలో గల [illegible] భవనం ఇంటి ఆస్తి. హద్దులు: డీడ్ ప్రకారం.	రూ. 127.00 లక్షలు	రూ. 12.70 లక్షలు
	ఆస్తి నెం.2: డాక్యుమెంట్ నెం.3104/2006 ప్రకారం మెస్సర్స్ వాసవీ పవర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న చైర్మన్ & ఎమ్‌డి శ్రీ ఎస్. రామయ్య గారికి చెందిన షెడ్యూలు ఆస్తి: తెలంగాణ, హైదరాబాద్, [illegible], మున్సిపల్ నెం.లు 6-3-639, 640 & 642 లోని 160.00 చ॥గజాలు (85.60 చ॥గజాలు + 74.20 చ॥గజాలు) లేదా 133.78 చ॥మీ॥ల [illegible] "గోల్డెన్ ఎడిఫైస్" నాల్గవ అంతస్తు నందు 4103 చ॥అ॥లు (1803 చ॥అ॥లు + 2300 చ॥అ॥లు) [illegible] (2,3,23 & 24) [illegible] 400 చ॥అ॥లు విస్తీర్ణంతో, ఎమ్.సి.హెచ్.నెం.లు 6-3-639, 640 & 642/404 & 405 లలో గల ఆఫీస్ నెం.లు 404 & 405 యావత్తు ఆస్తి. హద్దులు: డీడ్ ప్రకారం.	రూ. 287.00 లక్షలు	రూ. 28.70 లక్షలు
	ఆస్తి నెం.3: డాక్యుమెంట్ నెం.3208/2004 ప్రకారం మెస్సర్స్ వాసవీ పవర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న చైర్మన్ & ఎమ్‌డి శ్రీ ఎస్. రామయ్య గారికి చెందిన షెడ్యూలు ఆస్తి: ఎన్‌టిఆర్ జిల్లా, కొండపల్లి – 521228, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఏరియా, ప్లాట్ నెం.31(ఎ), ఎస్.నెం.44 వద్ద 8132.8 చ॥గజాలు లేదా 6800 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం మరియు [illegible] హద్దులు: డీడ్ ప్రకారం.	రూ. 755.00 లక్షలు	రూ. 75.50 లక్షలు

గమనిక : 1. డెట్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారి ముందు మెస్సర్స్ వాసవీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు దాఖలు చేసిన S.A.10 of 2024 పెండింగ్‌లో ఉన్నది.
2. డెట్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారి ముందు శ్రీమతి గోడేసి కవిత గారు దాఖలు చేసిన S.A.276 of 2024 పెండింగ్‌లో ఉన్నది.

ఆస్తి తనిఖీ తేది & సమయం : తేది.08.09.2025, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com) లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్ : 8331011695.

బ్యాంకుకు తెలిసిన / తెలియని బకాయిలు / ట్యాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతో పాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్న వాటికి రూ.10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్న వాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ.50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసే లోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనలు కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి : మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ (baanknet). వెబ్‌పోర్టల్ : "https://baanknet.com/eauction-psb", హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848/8160205051. ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది : 21-08-2025, ప్రదేశం : విజయవాడ | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda **బ్యాంక్ ఆఫ్ బరోడా**

గాంధీనగర్ బ్రాంచ్, డి.నెం.26-16-4, ఉయ్యూరు జమీందారు వీధి, గాంధీనగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520003. ఫోన్. 0866-2577101/2577201

చరాస్తుల అమ్మకం కొరకు ఇ.-వేలం అమ్మకం ప్రకటన

[illegible] "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. [illegible]

ఋణగ్రహీత/ హామీదారు/ తనఖాదారుల పేర్లు మరియు చిరునామా	ఏదేని తెలిసిన ఋణభారములతో గల చరాస్తి యొక్క సంక్షిప్త వివరములు	మొత్తము బకాయి	ఇ-వేలం తేది మరియు సమయం	రిజర్వు ధర, ధరావతు మరియు బిడ్ పెంపుదల	చరాస్తి యొక్క తనిఖీ తేది & సమయం
పి. నాగ వెంకట పోలిరమణ, కేరాఫ్ : పి. సుభాష్ చంద్ర, డి.నెం. 1-4/4-1, [illegible], పోస్ట్ ఆఫీస్ లేన్, [illegible], విజయవాడ, కృష్ణాజిల్లా - 520012	Make / Model: Maruti Suzuki XL6 Zeta CNG Vehicle Registration No : AP39SQ9621 స్వాధీనత స్వభావం: భౌతిక	తేది.17.08.2025 నాటికి రూ. 12,22,513.05/- + తేది.18.08.2025 నుండి వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలైనవి.	25–09–2025 సమయం : మ॥02.00 గం.ల నుండి సా॥ 06.00 గం.ల వరకు	రిజర్వు ధర: రూ.8,70,000/- ధరావతు: రూ.87,000/- బిడ్ పెంపుదల రూ.50,000/-	తేది. 22-09-2025, సమయం : ఉ॥11.00 గం.ల నుండి మ॥ 02.00 గం.ల వరకు తనిఖీ చేసుకోగలరు.

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్ సైట్ :https://www.bankofbaroda.in/e-auction.htm సందర్శించి [illegible] మరియు https://baanknet.com కూడా చూడవచ్చును. [illegible] అధీకృత అధికారి, ఫోన్ నెం.0866-2577101/201, మొబైల్ నెం. 6281153273 ను సంప్రదించగలరు.

తేది : 22-08-2025, ప్రదేశం : విజయవాడ | సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా